# “తండ్రీ, నా గడియ వచ్చియున్నది”

# (17:1-26)

ఈ క్రింది పాఠం ప్రత్యేకమైన ఆరాధనా కార్యక్రమంగా మార్చబడింది. అందులో ఒక ప్రసంగం అయిదు భాగాలుగా ప్రసంగింపబడింది. పాట, ప్రార్థనతో ప్రతి భాగం వేరుచేయబడింది. ప్రార్థనయైయున్న ఈ లేఖన భాగాన్ని యిలా ప్రసంగించడం యుక్తమైనట్టు చూస్తుంది.

---

సందేశం 1 – నీవు ఏమని ప్రార్థిస్తావు?
లేఖన పాఠ్య భాగం: యోహాను 17
పాట: “స్తుతికి యోగ్యము”

సందేశం 2 – “నీ కుమారుని మహిమపరచుము”
పాట: “నీ నామము మహిమపరచుము”
ప్రార్థన.

సందేశం 3 – “వారి కొరకు నేను ప్రార్థించుచున్నాను”
పాట: “శోధన కాలములో ...”

సందేశం 4 – “వారందరు ఏకమైయుండునట్లు”
పాట: “బంధము దీవెననొందును ...” (1-4 చరణాలు).
ప్రభురాత్రి భోజనం
పాట: “బంధము దీవెననొందును ...” (5, 6 చరణాలు)
కానుకల సమర్పణ

సందేశం 5 – “నీ నామము బయలుపరచితిని” (ఆహ్వానము)
పాట: “అవును, నా కొరకు ఆయన లక్ష్యపెట్టుతున్నాడు”
పాట: “ఆశ్చర్యపడి నిలిచాను”
ముగింపు ప్రార్థన

---

## నీవు ఏమని ప్రార్థిస్తావు?

నీవు గొప్ప ఒత్తిడిలో ఉన్నట్టయితే, నీవు ఏమని ప్రార్థిస్తావు? నీవు రేపే చస్తావని

నీకు తెలిసియుంటే, నీవు ఏమని ప్రార్థిస్తావు? దగ్గర స్నేహితునిచేత నీవు గాయపరచబడ్డావనుకో, నీవు ఏమని ప్రార్థిస్తావు? నీ సొంత కుటుంబం చేతనే నీవు ఎక్కువగా అపార్థం పాలయితే, ఏమని ప్రార్థిస్తావు? నీవు బంధింపబడబోతుంటే, తీర్పులో నిలబెట్టి చంపివేయబడబోతుంటే, నీవు ఏమని ప్రార్థిస్తావు?

బాధ, ఒత్తిడి అనేవి తననే కేంద్రంగా ఉంచుకొనేలా చేస్తాయి. మనం గాయపడినప్పుడు లేదా భయపడినప్పుడు, యింకా ఏ యితరుని గూర్చియైనా ఆలోచించడం కష్టమౌతుంది. యోహాను 17లోని ప్రభువైన యేసు యొక్క ప్రార్థన ప్రత్యేకమైనదై ఉండడానికి అది ఒక భాగమైయుంది! ఆయన సిలువలో మరణించక ముందు రాత్రి తన శిష్యులతో ఆయన చివరి రాత్రి భోజనం వెంట, ఒలీవ కొండపై ఆయన బంధింపబడక మునుపు, నమ్మశక్యము కాని ఈ ప్రార్థనను ప్రభువు ప్రార్థించాడు. దాని రమ్యత, శక్తి, లోతులనుబట్టి కొంతమంది ఈ ప్రార్థనను "ప్రభువు ప్రార్థన" అనాలని నిర్బంధిస్తారు.[1] మితిమీరిన తన దుఃఖ సమయంలో ప్రభువైన యేసు మనకొరకు ప్రార్థించాడు. దీన్ని చదివిన ప్రతిసారి ఆశ్చర్యంగా ఉంటుంది!

## "నీ కుమారుని మహిమపరచుము" (17:1-5)

యేసు తన ప్రార్థనను యిలా ఆరంభించాడు: "తండ్రీ, నా గడియ వచ్చి యున్నది" (17:1). ఈ సువార్త రచన అంతటిలో, సమయము బహు అక్కరగా ఉన్నట్టు కన్పిస్తుంది. మాటి మాటికి, తన తల్లితోను, తన శిష్యులతోను, "నా గడియ యింకను రాలేదు"[2] అని ఆయన అంటూ ఉండేవాడు. అయితే ఈ అధ్యాయంలో వర్ణింపబడిన సాయంకాలంనుండి, "నా గడియ వచ్చియున్నది" అని ఆయన చెప్తున్నాడు. దాని భావం ఏమో శిష్యులు గ్రహించలేక సతమతమౌతున్నారు. నీకు, నాకైతే ఆయన సిలువపై మరణించబోయే కాలం వచ్చినట్టు అర్థమౌతుంది.

తరువాత యేసు, "నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు నీ కుమారుని మహిమపరచుము" అని ప్రార్థించాడు (17:1). మహిమ అనేది యితర అధ్యాయాల్లోని పాఠాల్లోనుండి మనం చూచినప్పుడు, వ్యక్తిగతమైన అభ్యుదయేచ్ఛ, సాధన, ఘనత, ప్రఖ్యాతి అనే ఈ లోక సంబంధమైన వాటికి సాధారణంగా ఉపయోగింపబడినట్టు వర్ణించబడింది. ఏదియెలాగున్నా, "మహిమ" అని ప్రభువు పెదవులనుండి వచ్చేదానికి "వినయమైన సేవ" మరియు "త్యాగము" అని అర్థం. కల్వరిలో అది ఆయన మరణమే కానున్నా, తండ్రి తనను సంపూర్ణంగా ఉపయోగించుకోవాలని ప్రభువు ప్రార్థించాడు "తండ్రీ, నీవు నన్ను సిలువపై నిలపగోరినట్టయితే నేను దానికి సిద్ధంగానే ఉన్నాను" అన్నట్టు ఆయన ప్రార్థించాడు! దీనిని ఆయన, "తండ్రీ, నీవు నన్ను మహిమపరచుము" అన్నట్టుగా ఆయన ఈ సంగతిని విన్నవించుకొన్నాడు.

యేసు "మహిమను" గూర్చి మాట్లాడినప్పుడు, ఆయన ఏ మంటున్నాడో ఆయనకు తెలుసు, "లోకము పుట్టకమునుపు" తాను తండ్రి వద్ద ఏ మహిమను అనుభవించాడో ఆయన జ్ఞాపకం చేసికొన్నాడు (17:5), మరియు తండ్రి వద్దకు తిరిగి వెళ్లినప్పుడు ఆ

మహిమ తనదే ఔతుందని ఆయనకు తెలుసు. అందువలన, “నీ కుమారుని మహిమ పరచుమని” ఆయన ప్రార్థించినప్పుడు పరలోకము, సిలువ రెండును ఆయన మనస్సులో మెదిలాయి.

## “నేను వారి కొరకు ప్రార్థించుచున్నాను” (17:6-19)

ప్రార్థనలో ఈ సమయమందు, ప్రభువు యొక్క దృష్టి ఆయన శిష్యులవైపు మళ్లింది. వాస్తవానికి, ఏ యితర అంశం కంటెను ప్రార్థనలో ఎక్కువ భాగం తన శిష్యులు అనేదానికే కేటాయించబడింది. దారుణమైన మనోవ్యథ అనుభవిస్తున్న గడియలో తన సొంత బాధకంటెను ఎక్కువగా యితరులను గూర్చి యేసు ఎలా ఆలోచించాడో యిందులో ఆశ్చర్యకరంగా ప్రదర్శింపబడింది. తాను ఏమి ఎదుర్కోబోతున్నది ఎరిగియు, ఆయన వారికొరకు ప్రార్థించాడు.

తన పరిచర్యలో శిష్యులను తండ్రియైన దేవుడు ప్రభువైన యేసునకు అనుగ్రహించాడు. వారు ఆయనవారై యున్నట్టును ఆయన వాక్యాన్ని ప్రభువు వారికి యిచ్చియున్నట్టును తండ్రి వారికి ఏమి బోధించమని పంపాడో దానినంతటిని యేసు వారికి బోధించినట్టును చెప్పుకున్నాడు. అప్పుడు “యేసు వారికొరకు” (17:9) ప్రార్థించుతూ, “నీ నామమందు వారిని కాపాడుమని” అర్థించాడు (17:11). తన ప్రార్థనలో ప్రధానమైన అక్కర తన శిష్యులు “ఏకమైయుండేదిగా” కనపరచాడు. మొదట్లో ఈ ఏకత్వమనేది అంత స్పష్టంగా లేదు. తరువాత అది స్పష్టపరచబడింది. శిష్యులు ఒకరితో నొకరు (“ఏకమై”) ఉండడం మాత్రమే గాక, తనతోను, తండ్రితోను వారు “ఏకమైయుండాలని” ప్రభువు కోరాడు. “ఏకత్వమనేది” అద్భుతమైన బైబిలు ఆలోచనయై ఉంది. దాని వేర్లు ఆదాము హవ్వల వద్దకు కొనిపోతాయి (ఆది. 2:24), మరియు క్రైస్తవులు ఒకరితో నొకరికిని, మన దేవునికిని బాంధవ్యం గలవారై యుండాలని సూచించింది.

తరువాత, ప్రభువు తన శిష్యుల కొరకు ప్రార్థించాడు, ఎందుకంటె ఆయన వారిని లోకములో విడిచి వెళ్లుతున్నాడు. ఈ ప్రార్థన అంతటిలో లోకమునకును తన శిష్యులకును మధ్య ఉండే వింతైన సంబంధాన్ని మనం చూస్తాం.

> … లోకమునుండి నీవు నాకు అనుగ్రహించిన మనుష్యులు (6 వ.).
>
> … వీరు లోకములో ఉన్నారు … (11 వ.).
>
> … లోకమందు ఈ మాట చెప్పుచున్నాను … (13 వ.).
>
> … నేను లోకసంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు (14 వ.).
>
> నీవు లోకములోనుండి వారిని తీసికొనిపొమ్మని నేను ప్రార్థించుటలేదు … (15 వ.).
>
> నేను లోకసంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు (16 వ.).

నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమునకు పంపితివని (18 వ.).

ఆయన వారితో లోకమందు లేకున్నను వారు లోకములోనే ఉండవలసి యున్నందుకు ప్రభువు తన శిష్యుల విషయంలో బహు అక్కరగలవాడైయున్నాడు. వారు లోకములో ఉన్నను లోక సంబంధులు కారు, వారు లోకములో భాగమైయుండరు. తమ పని నిమిత్తం వారు ఈ లోకంలోనికి పంపబడతారు. లోకంతో వారికున్న సంబంధాన్ని గూర్చి ప్రభువు యొక్క ప్రార్థన, 1 రాజులు 19:4లోని ఏలీయా ప్రార్థనను గుర్తు చేస్తుంది. తన పరిచర్యలో బహు నిరాశతోకూడిన గడియలో, దేవుడు తన ప్రాణాన్ని తీసికొని లోకంలోనుండి తనను తీసివేయుమని అతడు ప్రార్థించాడు. దేవుడు ఏలీయా యొక్క విన్నపాన్ని త్రోసిపుచ్చి, తిరిగి అతడు లోకంలో దేవుని ప్రవక్తగా పని జరిగించేలా చేశాడు.

తన శిష్యుల కొరకు యేసు చేసిన ప్రార్థన – లోకంతో నేడు మనకు ఉండవలసిన బాంధవ్యాన్ని వర్ణిస్తుంది. మనం లోకంలో ఉన్నా, మనం లోక సంబంధులం కాదు. దేవుని సేవకులుగా, ఆయన సువార్తతో లోకంలోనికి వెళ్లడం మన పనియై ఉంది. లోకంతో మనకుండే సంబంధం అంత చిన్న సంగతేమీ కాదు. కాని తన సిలువ మరణ సందర్భంగా ప్రభువు చేసిన ప్రార్థన కఠినమైన విషయాన్ని స్పష్టపరచింది.

తనకు ఏమి సంభవించబోతుందో తాను ఎరిగినవాడై, యేసు తన శిష్యులకొరకు ప్రార్థించాడు. దీనిని బట్టి ప్రభువు హృదయాన్ని గూర్చి మనకు ఏమి తెలుస్తుంది. మనపట్ల ఆయనకున్న అక్కరను గూర్చి అది నేడు మనకు ఏమి తెలియజేస్తుంది?

## “వారందరు ఏకమైయుండవలెనని” (17:20-24)

ఇరవైయవ వచనంతో ఆరంభించి, తన పన్నిద్దరు అపొస్తలులపై ఉన్న అక్కరను అధిగమించి (ఈ సమయంలో పదనొకండుగురు మాత్రమే ఉన్నారు!), “వారి వాక్యము వలన తనయందు విశ్వాసముంచు” వారందరిని గూర్చి ఆయన ప్రార్థించాడు (17:20). యోహాను సువార్తలో “విశ్వాసమనే” పదంనుండి మనమెన్నడు దూరం వెళ్లినట్టు లేదు. విశ్వాసం పుట్టించడమనేది ఈ సువార్త యొక్క ఉద్దేశమైయుంది (20:30, 31) మరియు తన జీవితమంతటిలో అదే ప్రభువు హృదయమందు దాగియున్న మహా గొప్ప అక్కరయై ఉంది. తన అపొస్తలుల మాటల ద్వారా తనయందు విశ్వాసముంచు వారందరిలో మనం కూడా చేర్చబడ్డాం! బహు అంధకారమైన తన గడియలో ప్రభువు నీ కొరకును, నా కొరకును ప్రార్థించాడు!

ఆయన మనకొరకు చేసిన ప్రార్థన – మనమందరం “ఏకమైయుండాలని.” మన మందరం “ఏకమైయుండాలని” యేసు తన ప్రార్థనలో నాలుగు వెవ్వేరు పర్యాయములు ప్రస్తావించాడు. “ఏకత్వమంటే” క్రైస్తవులు ఒకరితో ఒకరు “సర్దుకుపోవాలని,” సమాధానంగా ఉండాలని, రేగే సంఘర్షణలు ఏవీ ఉండకూడదని తరచుగా యోచింపబడుతుంది. ఏదియెలాగున్నా, యేసు ప్రార్థించిన ఏకత్వం దీనికంటె అధికమైనదైయుంది. నిజమైన ఏకత్వమనేది తండ్రి కుమారుల మధ్య ప్రదర్శింపబడే ఏకత్వమైయుంటుంది (17:21).

తండ్రియు కుమారుడును ఎలా ఏకమైయున్నారో, అలాటి ఏకత్వము మన మధ్య ఉండాలని ఆయన కోరుకున్నాడు (17:23). క్రైస్తవ ఏకత్వము తండ్రితోను, కుమారునితోను ఏకమైయున్నందున, అలా వారితో ఏకమైనవారందరు ఒకరితో నొకరు ఏకమైయుండ వలసి ఉంది. ఈ దినాల్లో కష్టంగా తోచే భాషను ఉపయోగించాలంటే, తండ్రితోను, కుమారునితోను ప్రతి క్రైస్తవుడు కలిగియుండే ఆత్మ సంబంధమైన "కూటమి కౌగిలింత" అని చెప్పవచ్చు.

ప్రభువైన యేసు ప్రార్థించిన ఏకత్వాన్ని కుటుంబ బాంధవ్యంతో ఉదహరింపవచ్చు. సంఘర్షణ అనేది బయటకు కనిపించని కుటుంబాన్ని చూచావా? అది తక్కువ సన్నిహితత్వంగా ఉంటుంది. దాదాపుగా ఉత్తర ప్రత్యుత్తరాలుండవు. దీనికి భిన్నంగా, ఎక్కువ సన్నిహితత్వం కలిగి మంచి ఉత్తర ప్రత్యుత్తరాలుండి అప్పుడప్పుడు కలిగే సంఘర్షణలను సరిదిద్దుకొంటూ పోయే కుటుంబాన్ని నీవెప్పుడైనా చూచావా? వాటిలో ఏది ఏకత్వానికి మాదిరిగా ఉంటుంది? వారి మధ్య పోరాటాలున్నా, ఎక్కువ సన్నిహితత్వం ఉండే కుటుంబమే సరియైనది. నేటి క్రైస్తవులైన మన మధ్య ఈలాటి బాంధవ్యం ఉండాలనే ప్రభువు ప్రార్థించినట్టు నేను నమ్ముతాను.

మనం ప్రభువు బల్ల చుట్టు చేరినప్పుడు, క్రీస్తునందు మనకున్న ఏకత్వాన్ని ఉత్సవంగా జరుపుకుంటాం. మన ఏకత్వం నిజంగా పరిపూర్ణమైనది కాదు. సన్నిహితమైన కుటుంబంలా మనం కీచులాడుకుంటాం. అయినప్పటికి, మనం ఒకరికొకరం బాధ్యతతో ఉంటాం, ఒకరినొకరం ప్రేమించుకుంటాం. మరియు మనం తండ్రియందును ఆయన కుమారునియందును ఏకమైయుంటాం. ప్రభురాత్రి భోజనమునందు మనం తిరిగి సిలువచెంతకు చేరుకుంటాం. అక్కడ మనం ఎక్కువగా ప్రభువైన యేసుతో "ఏకమైయుంటాం," తండ్రితో ఎక్కువగా "ఏకమైయుంటాం," సంఘంలోని సహోదర సహోదరీలతో మరి ఎక్కువగా "ఏకమైయుంటాం."

## "నీ నామమును బయలుపరచితిని" (17:25, 26)

ప్రభువు యొక్క ప్రార్థన ముగింపులో, ఆయన తన తండ్రిని పేరుతో పిలిచాడు (17:25). లోకము తండ్రిని ఎరుగలేదని, ఆయన మాత్రమే తండ్రిని ఎరుగునని తెలిపాడు. తన పరిచర్యవలన తండ్రి కుమారుని పంపినట్లు తన శిష్యులు ఎరిగియున్నారని అన్నాడు (14:26). ముందుగా ప్రభువు ఫిలిప్పునకు తెలియజేసినట్టు "నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు" (14:9). ఈ ప్రార్థనకు ముందుగా, "దేవునియొద్దనుండి నీవు బయలుదేరి వచ్చితివని దీనివలన నమ్ముచున్నామని" శిష్యులు చెప్పినట్టు చదువుకున్నాం (16:30).

ఈ విధంగా తండ్రిని గూర్చిన తెలివి ప్రభువు ద్వారా శిష్యులకు వచ్చింది. యేసు ప్రార్థనలోని చివరి విషయం కుమారునిపై తండ్రికిగల ప్రేమ ప్రభువునుండి తన శిష్యులకును రావాలి అనేదే. ఆయన సిలువకు ముందు రాత్రి ప్రార్థనలో, సువార్త తండ్రి వద్దనుండి కుమారునికి, కుమారుని వద్దనుండి తన అపొస్తలులకు, చివరిగా

వారి వద్దనుండి లోకమంతటికి విస్తరించాలని ఆయన విన్నపమైయుంది. ఆ రాత్రివేళ అది ఆయన హృదయంలో భారంగా ఉండిపోయింది. నేడును ఆయన హృదయంలో అది తప్పక ఉంటుంది! తండ్రితో తనకుగల “ఏకత్వపు” ఆనందమేమో కుమారుడు ఎరుగు. మరియు తండ్రితోను, కుమారునితోను ఉండే “ఏకత్వం”లోని ఆనందాన్ని లోకమంతా ఎరగాలని ఆయన కోరుతున్నాడు.

---

సూచనలు

[1]మత్తయి 6:9–13లో కన్పించే మాదిరి ప్రార్థన సాధారణంగా “ప్రభువు ప్రార్థన” అని పిలువబడుతుంది.
[2]2:4; 7:6, 8, 30. తరువాత తన గడియ ఎలా వచ్చిందో తెలిపాడు: 12:23, 27; 13:1; 16:32.